


# ఇదినిజం

RNI Regd.No: APTEL/2012/45871

సాయంకాలం దినపత్రిక

పొట్టిశ్రీరాములు నెల్లూరు సంపుటి : 19 సంచిక: 290 ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి సోమవారం 29 జూన్ 2026 పేజీలు : 08 వెల: 02

## ఉమ్మడి కుటుంబ వ్యవస్థ

# మళ్లీ రావాలి: చంద్రబాబు

అమరావతి, జూన్ 28(ఇదినిజం ప్రతినిధి): ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలన్నారు. పరిస్థితులు మారాయని, సంతానం భారంగా కాకుండా.. సంపదగా మారిందని పేర్కొన్నారు. ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని కొంతసేపు ఆడించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి



తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళుతున్న మహిళలు.. పిల్లల పెంపకాన్ని ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు. ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. పిల్లల్ని కని, పెంచడం, వారి ఆలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదని చెప్పారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉంటే పిల్లల పెంపకంలో భాగస్వాములు అయ్యేవారని అన్నారు. పిల్లలను విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబసభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని, అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని కోరారు. ఇద్దరు.. అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

# నా పిలుపునకు స్పందించిన మీ అందరికీ ధన్యవాదాలు: ప్రధాని మోదీ

ఢిల్లీ, (ఇదినిజం ప్రతినిధి): పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో తన పిలుపు మేరకు పొదుపు చర్యలు పాటించిన దేశ ప్రజలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. 135వ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బంగారం కొనుగోళ్లను తగ్గించడంతో పాటు ఇతర పొదుపు చర్యలను ప్రజలు చేపట్టారని మోదీ అన్నారు. అనేక మంది తమ విదేశీ టూర్లను వాయిదా వేసుకున్నారని చెప్పారు. ప్రపంచస్థాయి సంక్షోభాన్ని భారతీయులు కలిసికట్టుగా ఎదుర్కొంటున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే అనేక మైలురాళ్లను చేరుకుందని కూడా ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశీయంగా తయారైన తొలి సీ-295 విమానం కార్యకలాపాలు ప్రారంభం కావడం ఇందుకు నిదర్శనమని అన్నారు. భారత ఎయిరోస్పేస్ రంగం బలోపేతానికి ఇది దోహదపడుతుందని చెప్పారు. సీ-295 విమానంతో పాటు మరో 40



విమానాలు దేశంలో తయారవుతున్నాయని చెప్పారు. ఇది చిన్న మధ్యస్థాయి పరిశ్రమలను కూడా బలోపేతం చేస్తోందని చెప్పారు. కొత్త ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. దేశీయంగా తయారైన సీ-295 మిలిటరీ ట్రాన్స్‌పోర్టు విమానం జూన్ 10న తొలిసారిగా ప్రయాణించిన విషయం తెలిసిందే. ఇటీవల నావికాదళంలోకి ప్రవేశించిన మూడు యుద్ధ నౌకలు పూర్తి స్వదేశీ సాంకేతికతతో తయారయ్యాయని చెప్పారు. డీఆర్‌డీఓ కూడా ఎన్నో విజయాలను అందుకుందని చెప్పారు. ఇటీవల డీఆర్‌డీఓ ఒక దీర్ఘశ్రేణి క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించిందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో కూడా పురోగతి సాధిస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. పర్యావరణ రక్షణకు కీలకమైన హరిగిలా పక్షిపై కొందరు అస్సాం ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు విశేష కృషి చేసిన జీవశాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్‌ను కూడా అభినందించారు.

# రెండు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు ప్రారంభించిన హోంమంత్రి అనిత..

అనకాపల్లి, (ఇదినిజం ప్రతినిధి): : పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బోయపాడు, దొండవాక తీరాల్లో నిర్మించ తలపెట్టిన రెండు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు భూమిపూజ చేయడంతో కూటమి ప్రభుత్వానికి, హోంమంత్రి అనితకు స్థానిక మత్స్యకారులు ధన్యవాదాలు తెలిపారు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల శంకుస్థాపన అనంతరం బోయపాడులో హోంమంత్రి వంగలపూడి అనిత సభలో ప్రసంగించారు. కొన్ని సంవత్స రాలుగా మత్స్యకార సోదరులు జెట్టి కోసం ఎదురు చూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఏపీలో మూడు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు వస్తే, పాయకరావుపేట నియోజకవర్గానికి రెండు తీసుకువచ్చామని అనిత తెలిపారు. నియోజకవర్గంలోని మత్స్యకార సోదరులతో తనకు ఎంతో ఆప్యాయత ఉందని చెప్పారు. తాను మత్స్యకార గ్రామంలోనే టీచర్‌గా కూడా పని చేసినట్లు హోంమంత్రి గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ఈ సందర్భంగా చెప్పు కొచ్చారు. రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.600 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ శాఖ నుంచి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు కూడా చేశామని అనిత పేర్కొన్నారు. రాజయ్యపేట గ్రామ ప్రజలు తనను అడ్డుకున్న ప్పుడు పోలీసులు కేసులు పెట్టాలని సూచించగా.. ఏ ఒక్కరి పైనా పెట్టవద్దని చెప్పినట్లు తెలిపారు. ఎన్నికల వరకే పార్టీలని, ఎన్నికలైన తర్వాత అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమన్నారు. నియోజకవర్గానికి బీసీ వెల్ఫేర్



బాలికల హాస్టల్‌ను తీసుకు వచ్చామని, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో తొమ్మిది వేల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని, వారికి మేలు చేసేలా ఈ ఒక్కరోజే రూ.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారులకు, వారి గ్రామాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని అనిత చెప్పారు. మరోవైపు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. 'పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసమే హోంమంత్రి అనిత అనునిత్యం ఆలోచిస్తారు. గొడ్డలి పార్టీ నాయకులు ఐదు సంవత్సరాలు అభివృద్ధి కోసం మాట్లాడారా?. ఇప్పుడు అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఇష్టాను సారంగా మాట్లాడుతు న్నారు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. గత పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. వేల మత్స్యకార కుటుంబాలకు ఈ జెట్టిలు ఎంతగానో ఉపయోగపడతాయి.

# వైఎస్ జగన్‌పై మంత్రి నారా లోకేష్ ఫైర్



అమరావతి, (ఇదినిజం ప్రతినిధి): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి మండిపడ్డారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచి, శుచి, శుభ్రతతో కూడిన భోజనం పెడుతుంటే వైఎస్ జగన్ ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజధాని అమరావతిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఉన్నవారితోపాటు అదనంగా మహిళలు, పేదలకు ఉపాధి కల్పిస్తుంటే జగన్‌కి మాత్రం ఇబ్బందిగా ఉందన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఐదు స్మార్ట్ కిచెన్లు పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని వివరించారు. ఈ స్కూళ్ల పరిధిలో పని చేస్తున్న 233 మంది కుక్ కమ్ హెల్పర్లు యథావిధిగా తమ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేయబోతున్న మరో 33 స్మార్ట్ కిచెన్ల పరిధిలో ఏ ఒక్కరి ఉపాధికి ఢోకా లేదన్నారు. పైగా స్మార్ట్ కిచెన్ల నిర్వహణ ద్వారా స్వయం శక్తి సంఘ మహిళలకు 38 మంది హెడ్ కుక్స్, 22 మంది అసిస్టెంట్ కుక్స్, 256 మంది హెల్పర్లతో పాటు సుమారు 76 మంది డ్రైవర్లకు అదనంగా ఉపాధి కల్పించబోతున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేయబోయే స్మార్ట్ కిచెన్లతో ఉన్నవారితోపాటు అదనంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తుంటే ఎందుకు ఏడుస్తున్నారని వైఎస్ జగన్‌ను ఆయన నిలదీశారు. పేదలు బాగుపడితే చూడలేరా? అంటూ జగన్‌కు చురకలంటించారు. స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుతో వేతనాలు చెల్లించలేదని జగన్ ఆరోపించిన వైయస్ఆర్ కడప జిల్లాలో పని చేస్తున్న మొత్తం 3,450 మంది కుక్ కమ్ హెల్పర్లకు ఏప్రిల్ 2026 నెల వరకు గౌరవ వేతనాలు పూర్తిగా చెల్లించామని తెలిపారు. మే నెలలో పాఠశాలలకు వేసవి సెలవులని.. ఆ కారణంతోనే గౌరవ వేతనాలు చెల్లింపు ఉండదని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి వివరించారు. జూన్ నెల ఇంకా పూర్తి కాలేదని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు గుర్తు చేశారు. ఎవరి బకాయిలు గురించి ఫేక్ ఆరోపణలు చేశారో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుతో విద్యార్థులకు మరింత పరిశుభ్రమైన, నాణ్యమైన ప్రమాణాలకు అనుగుణమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరించారు. పేద పిల్లలకు మంచి భోజనం పెట్టడం, ఆరోగ్యంగా ఉండడం కూడా సహించలేకపోతే ఎలా జగన్ అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను మంత్రి నారా లోకేష్ వ్యంగ్యంగా ప్రశ్నించారు.

# అమరావతిలో వైసీపీ నేతలు రౌడీల్లాగా ప్రవర్తించారు.. మంత్రి అనగాని ధ్వజం


అమరావతి, జూన్ 28 (ఇదినిజం ప్రతినిధి):రాజధాని అమరావతి రైతుల మధ్య చిచ్చు పెట్టాలన్న వైసీపీ కుట్రలు భగ్నమయ్యాయని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అమరావతి పర్యటన పేరుతో వైసీపీ నేతలు బజార్ రౌడీల స్థాయి కన్నా దిగజారి ప్రవర్తించారని ధ్వజమెత్తారు. రౌడీలు, గూండాలను వెంటవేసుకొచ్చి అమరావతి రైతులపై దాడులకు తెగబడ్డారని ఆగ్రహించారు. ఆదివారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు.



వైసీపీ కుట్రను భగ్నం చేశారు..

రాజధానిని మార్చేస్తామని అంటున్న వైసీపీకి.. రైతుల కోసం అంటూ అమరావతిలో పర్యటించే నైతిక హక్కు లేదని మంత్రి అనగాని తెలిపారు. కేవలం కొంతమంది రైతులను రెచ్చగొట్టి అమరావతి పనులు అడ్డుకునేందుకు, రైతుల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ ప్రయత్నించిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి రైతులు కలిసికట్టుగా ప్రతిఘటించి వైసీపీ కుట్రను భగ్నం చేశారని చెప్పుకొచ్చారు. అమరావతికి అనుకూలమని ప్రకటించి, గతంలో ఇక్కడి రైతులపై చేసిన దాడులకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే వైసీపీ నేతలు పర్యటనకు రావాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# అమరావతికి పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్రలు చేస్తోంది.. రైతుల ధ్వజం



అమరావతి, జూన్ 28 (ఇదినిజం ప్రతినిధి):అమరావతికి వైసీపీ సీఆర్డీఏ పరిరక్షణ కమిటీ రావడంతో జరిగిన ఘటనకు సంబంధించి రాజధాని రైతులు స్పందించారు. వైసీపీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని ధ్వజమెత్తారు. రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడానికి వైసీపీ నేతల కుట్రలు నేటికీ జరుగుతున్నాయని మండిపడ్డారు. ఆదివారం అమరావతిలోని మందడంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాజధాని రైతులు పలు కీలక విషయాలు వెల్లడించారు. అన్నదాతల ప్రయోజనాలకు వైసీపీ నేతలు వ్యతిరేకంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. అమరావతి అభివృద్ధి కొందరికి ఇష్టం లేదని చెప్పుకొచ్చారు. అమరావతిలో మాజీ మంత్రి పేర్ని నాని ఇతర వైసీపీ ముఖ్య నేతల పర్యటనపై తాము అభ్యంతరం తెలిపామని అన్నారు. తమను వైసీపీ రెచ్చగొట్టొద్దని హెచ్చరించారు. అవసరమైతే కొత్త తరహా ఉద్యమానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు.

**అమరావతి రైతులకు న్యాయం చేయాలి..**

అమరావతి రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. దానికోసం రాజధాని అభివృద్ధిని అడ్డుకునే వైసీపీ ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ నాయకులు అధికారం ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో మరోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి అంశాన్ని రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు. మళ్లీ ఇలాంటి చర్యలు జరిగితే తీవ్ర ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే 10 వేల మంది రైతులతో తాడేపల్లి ప్యాలెస్‌ను, వైసీపీ కార్యాలయాలను ముట్టడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. జగన్ హయాంలో మూడు రాజధానులతో ప్రజలను అయోమయంలోకి నెట్టారని ఆరోపించారు. అందుకే రాజధానికి వచ్చిన వైసీపీ బృందాన్ని తాము అడ్డుకున్నామని అన్నారు. 1631 రోజుల ఉద్యమంలో వైసీపీ నాయకులు ఎందుకు తమను పరామర్శించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. **జగన్‌కు అమరావతిపై మాట్లాడే నైతిక హక్కు లేదు..** తమపై టీడీపీ వారు దాడి చేశారనే ఆరోపణలు అవాస్తవమని అమరావతి రైతన్నలు అన్నారు. రాజధాని నిర్మాణాన్ని వైసీపీ నేతలు అడ్డుకునే కుట్ర చేస్తోన్నారని ఆరోపించారు. జగన్‌కు అమరావతిపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. సంఘీభావం పేరుతో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. మహిళా రైతుల ప్రశ్నలకు జగన్ అండ్ కో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి అంతర్జాతీయ స్థాయి రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్లలో అమరావతికి ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మూడు రాజధానుల పేరుతో అభివృద్ధిని వైసీపీ నేతలు అడ్డుకున్నారని ఆగ్రహించారు. అమరావతి రాజధానిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. అమరావతికి పెట్టుబడులు రాకుండా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అమరావతి అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

RNI Regd.No: APTEL/2012/45871
ఈనిజం
సాయంకాలం దినపత్రిక

# సంపాదకీయం

**సోమవారం 29 జూన్ 2026**

## స్టాక్ మార్కెట్‌లో మస్క్ ప్రభంజనం!

స్పేస్‌ఎక్స్ షేర్లు మార్కెట్లోకి వచ్చిన వెంటనే ఆ సంస్థ విలువ 2 ట్రిలియన్ డాలర్లు దాటింది. దాంతో ఆ కంపెనీ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ వ్యక్తిగత సంపద కూడా సరికొత్త శిఖరాలను తాకి, అ తను ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించాడు. ట్రిలియన్ అంటే సుమారు 94 లక్షల కోట్ల రూపాయలు. అది 2025-26 సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో దాదాపు నాలుగో వంతు. లేదా, భారతదేశ అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ సంపదకు దాదాపు పది రెట్లు. మస్క్ సంపద ఆ స్థాయికి పెరుగడానికి కారణమైన స్పేస్ ఎక్స్ అసాధారణ మార్కెట్ విలువపై ప్రపంచవ్యాప్తంగా విశ్లేషకులు మల్లగుల్లాలు పడుతున్నారు. మార్కెట్ ఆపాదిస్తున్న విలువ ఆ కంపెనీ వాస్తవ స్థితిగతులను ప్రతిఫలిస్తున్నదా? లేక స్టాక్ మార్కెట్లలో తరచుగా కనిపించే అత్యుత్సాహానికి ఇది మరో ఉదాహరణ మాత్రమేనా? స్పేస్ ఎక్స్ సంస్థను మరో సాధారణ టెక్నాలజీ కంపెనీగానో లేదా రాకెట్లు ప్రయోగించే అనేక అమెరికా సంస్థల్లో ఒకటిగానో చూస్తే దాని విలువ అసంబద్ధంగానే అనిపిస్తుంది. కానీ, ఆ సంస్థ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ గతంలో టెస్లా, పేపాల్, న్యూరాలింక్ వంటి దిగ్గజ బ్రాండ్ల ద్వారా సాధించిన విజయాలను, కంపెనీ దీర్ఘకాలిక ప్రణాళికలను పరిశీలిస్తే ఆర్థిక విపణులు ఆ కంపెనీకి ఎందుకు ఇంతటి విలువను ఆపాదిస్తున్నాయో కొంతవరకు స్పష్టమవుతుంది. ముఖ్యంగా, ఇటీవలి వరకు మన ఊహలకు కూడా అందని కొన్ని వ్యాపార అవకాశాలపై స్పేస్‌ఎక్స్ దృష్టి సారించడం పెట్టుబడిదారులను విశేషంగా ఆకర్షిస్తున్నది. గతంలో అంతరిక్ష ప్రయోగాలు అత్యంత ఖరీదైనవిగా ఉండేవి. వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రయోగించిన రాకెట్, పని పూర్తయిన తర్వాత వృథాగా సముద్రంలో పడిపోయేది. తదుపరి ప్రయోగానికి మరో రాకెట్ నిర్మించాల్సి రావడంతో, ప్రభుత్వాలు, విశేష వనరులు కలిగిన కొన్ని బహుళజాతి సంస్థలకే అంతరిక్ష ప్రయోగాలు పరిమితమయ్యేవి. ఆ రంగం వ్యాపార స్వభావాన్ని స్పేస్‌ఎక్స్ పూర్తిగా మార్చేసింది. ప్రయోగం ముగిసిన తర్వాత రాకెట్‌ను తిరిగి భూమిపైకి దించి, దానిని పునర్వినియోగించే సాంకేతికతను విజయవంతంగా అమలు చేయడంతో ప్రయోగ వ్యయం గణనీయంగా తగ్గింది. ఫలితంగా ఉపగ్రహాల ప్రయోగం ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. వాణిజ్య అంతరిక్ష ప్రయోగాల మార్కెట్లో స్పేస్‌ఎక్స్ దాదాపు 80 శాతం వాటాను కైవసం చేసుకున్నది. స్పేస్‌ఎక్స్ విలువకు కారణం రాకెట్ వ్యాపారం మాత్రమే కాదు. ఆ సంస్థ భవిష్యత్తు ఆదాయాల్లో సింహభాగం, స్పేస్ ఎక్స్ అంతర్భాగమైన స్టార్ లింక్ నుంచి రావచ్చని విశ్లేషకుల అంచనా. వేలాది ఉపగ్రహాలను భూ కక్ష్యలో ప్రవేశపెట్టి, ప్రపంచవ్యాప్తంగా సముద్రాలు, ఎడారులు, కొండ ప్రాంతాలు, గగనతలం, ధృవ ప్రాంతాలు, యుద్ధ ప్రభావిత ప్రాంతాలు – ఇలా సంప్రదాయ టెలికాం నెట్‌వర్క్‌లు చేరుకోలేని మారుమూలలకు కూడా ఇంటర్నెట్ సేవలు విస్తరించాలన్నది స్టార్ లింక్ లక్ష్యం. ఈ బృహత్తర ప్రణాళిక విజయవంతమైతే, స్టార్ లింక్ కేవలం మరో టెలికాం సంస్థగా కాకుండా – భౌగోళిక సంక్లిష్టతలకు అతీతంగా ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాలు సమకూర్చే వ్యవస్థగా పరిణితి చెందే అవకాశం ఉన్నది. స్పేస్‌ఎక్స్ మార్కెట్ విలువలో, భవిష్యత్ ఆదాయ అవకాశాలు చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రతిబింబిస్తున్నాయనే వాదనను తోసిపుచ్చలేం. ఉత్తరోత్తరా అవకాశాలు మెండుగా ఉన్న టెక్నాలజీ కంపెనీల విషయంలో ఇది అసాధారణం కాదు. అటువంటి కంపెనీల షేర్ల ధరలను మదింపు చేసేటప్పుడు, ప్రస్తుత ఆదాయాల కంటే భవిష్యత్తు ఆదాయాల ఆధారంగా చేసే లెక్కలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి న్యూయార్క్‌కు వెళ్లాలంటే, ఎంచుకున్న మార్గాన్ని బట్టి 15 నుంచి 20 గంటలు పడుతుంది. ఆ సుదీర్ఘ ప్రయాణానికి అధికమొత్తంలో ఇంధనం ఖర్చవుతుంది. కానీ మస్క్ ఎప్పట్నుంచో కలలు కంటున్న వ్యోమనౌక ఆధారిత ప్రయాణ వ్యవస్థ విజయవంతమైతే, అదే ప్రయాణం గంటలోపే పూర్తయ్యే రోజులు రావచ్చని విశ్లేషకుల ఆశాభావం. ప్రస్తుతం ఇది ఇంకా ఆలోచన దశలోనే ఉన్నది. కానీ కార్యరూపం దాల్చితే, విమానయాన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉన్నది. అందుకే స్పేస్‌ఎక్స్ భవిష్యత్తు అవకాశాల గురించి మాట్లాడేటప్పుడు ఈ రంగాన్ని కూడా మార్కెట్ వర్గాలు ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నాయి. అంతరిక్షానికి చేరుకొనే వ్యయం గణనీయంగా తగ్గుతుండటంతో, ఇప్పటివరకు దాదాపు ప్రభుత్వాలకే పరిమితమైన ఈ రంగంలో ముందు ముందు ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కూడా గణనీయంగా పెరుగుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఆధునిక యుద్ధాల్లో ఉపగ్రహ కమ్యూనికేషన్లు, నిఘా వ్యవస్థలు, సురక్షిత డాటా నెట్వర్కులు అత్యంత కీలకంగా మారాయి. ఇంకా పూర్తిగా సమసిపోని ఐరోపా, పశ్చిమాసియాల్లో ఉద్రిక్తతలు ఈ వ్యవస్థల ప్రాధాన్యాన్ని మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. అందువల్ల అంతరిక్షం, జాతీయ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక రంగంగా కూడా వేగంగా రూపుదిద్దుకుంటున్నది. ఈ కారణంగానే అనేక ప్రభుత్వాల రక్షణ, గూఢచార్య విభాగాలు కూడా అంతరిక్ష పరిశోధనా రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. అయితే ఈ అంచనాలన్నీ ఏ మేరకు కార్యరూపం దాల్చుతాయో కాలమే నిర్ణయిస్తుంది. స్పేస్‌ఎక్స్ కు మార్కెట్ ఆపాదిస్తున్న అపారమైన విలువను అర్థం చేసుకోవాలంటే -- దాని ప్రస్తుత కార్యకలాపాలను మాత్రమే కాకుండా, అది లక్ష్యంగా పెట్టుకున్న భవిష్యత్ రంగాలలో రోజురోజుకూ పెరుగుతున్న అవకాశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. విలువ విషయాన్ని పక్కన పెడితే, అంతరిక్షం క్రమంగా ఆర్థిక కార్యకలాపాల వేదికగా రూపుదిద్దుకుంటున్నదని, ఆ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో స్పేస్‌ఎక్స్ ముందంజలో ఉందన్నది మాత్రం వాస్తవం. భారత యువత ఈ పరిణామాన్ని కేవలం ఎలాన్ మస్క్ సంపదకు సంబంధించిన అంశంగా పరిగణిస్తే విలువైన పాఠాన్ని కోల్పోతుంది. మరుగున పడి ఉన్న అవకాశాలను ముందుగానే గుర్తించి, మేధోమథనం ద్వారా వాటిని వ్యాపారాలుగా మలచినవారినే సంపద వరిస్తుందని గుర్తించాలి. నిన్నటి అవకాశం సాఫ్ట్‌వేర్‌లో ఉంటే, నేడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ముందంజలో ఉన్నది.

# విశ్వాసానికి గాయం..

అయోధ్య రామమందిరం కేవలం ఒక ఆలయం కాదు. కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి, దశాబ్దాల ఉద్యమానికి, సాంస్కృతిక భావోద్వేగానికి ప్రతీక. అలాంటి పవిత్ర స్థలంలో భక్తులు సమర్పించిన హుండీ నగదు, బంగారం, వెండి, ఆభరణాల దుర్వినియోగం లేదా దొంగతనం జరిగిందనే ఆరోపణలు వెలుగులోకి రావడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఇది కేవలం ఒక క్రిమినల్ కేసు కాదు; ప్రజల విశ్వాసం, మత సంస్థల పారదర్శకత, అధికార వ్యవస్థల జవాబుదారీతనంపై నిలిచిన ప్రశ్న. ఇటీవల నమోదైన కేసుల ప్రకారం, ఆలయ విరాళాల నిర్వహణలో భాగమైన ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు వార్తలు వెల్లడించాయి. కొంత నగదు కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. దర్యాప్తులో నగదు లెక్కింపు విధానాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ఉద్యోగుల నియామకాలు, హుండీల భద్రత వంటి అంశాల్లో తీవ్రమైన లోపాలు బయటపడ్డాయని పలు జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. అయితే ప్రజల్లో ఎక్కువ చర్చకు దారి తీసింది దొంగతనం ఆరోపణల కంటే దర్యాప్తు దిశ. అత్యంత భద్రతా వలయంలో ఉండే రామమందిరంలో, వందలాది సీసీటీవీ కెమెరాలు, కఠిన నియంత్రణలు, బహుళస్థాయి పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నప్పుడు కేవలం కొంతమంది ఉద్యోగులు లేదా నగదు లెక్కించే సిబ్బంది మాత్రమే ఈ స్థాయి అవకతవకలకు పాల్పడగలరా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి ఉన్నతస్థాయి వ్యక్తులపై అభియోగాలు రుజువు కాలేదు. కానీ ప్రజల్లో అనుమానాలు మాత్రం కొనసాగుతున్నాయి. అవి నిజమా కాదా అన్నది కోర్టులు, దర్యాప్తు సంస్థలే తేల్చాలి. కానీ ఈ అనుమానాలు ఎందుకు ఉద్భవిస్తున్నాయో కూడా అర్థం చేసుకోవాలి. దర్యాప్తులో కొందరు ట్రస్ట్ సభ్యులు, ముఖ్య బాధ్యతలలో ఉన్న వ్యక్తులు రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయి. ట్రస్ట్ స్వయంగా "నిష్పక్షపాత దర్యాప్తుకు సహకరిస్తాం" అని ప్రకటించింది. ఈ పరిణామాలు వ్యవహారం సాధారణ పరిపాలనా లోపం కాదనే సంకేతాన్ని ఇస్తున్నాయి. ఇక్కడ ఒక ముఖ్యమైన



విషయం గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఆరోపణలు, అనుమానాలు, రాజకీయ వ్యాఖ్యలు ఒకటి; నిరూపితమైన వాస్తవాలు మరొకటి. ప్రతిపక్ష నాయకులు ఈ అంశాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కొందరు దీనిని హిందూ సమాజానికి జరిగిన మోసంగా అభివర్ణిస్తుండగా, మరికొందరు ప్రభుత్వ పర్యవేక్షణ వైఫల్యంగా చిత్రీకరిస్తున్నారు. కానీ రాజకీయ విమర్శలతోనే సత్యం తేలిపోదు. అదే సమయంలో అధికారిక ప్రకటనలతోనే ప్రజల అనుమానాలు కూడా తొలగిపోవు. దేశీయ, అంతర్జాతీయ మీడియా ఈ వ్యవహారాన్ని కేవలం దొంగతనం కేసుగా కాకుండా "పారదర్శకత సంక్షోభం"గా చూస్తోంది. ఎందుకంటే అయోధ్య రామమందిరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మతపరమైన ప్రాజెక్టు. కోట్లాది రూపాయల విరాళాలు ప్రతిరోజూ వస్తున్న నేపథ్యంలో వాటి నిర్వహణపై అత్యున్నత ప్రమాణాల పారదర్శకత అవసరం. విరాళాల లెక్కింపు, బ్యాంకులకు బదిలీ, ఆభరణాల రికార్డింగ్, ఆడిట్ వ్యవస్థలు అన్నీ ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉండాలి. సోషల్ మీడియా, రెడ్డిట్ వంటి వేదికలలో అయితే మరింత తీవ్రమైన ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఇది కేవలం దిగువస్థాయి ఉద్యోగుల పని కాదని, మరింత విస్తృతమైన బాధ్యతా వైఫల్యం ఉండవచ్చని వాదిస్తున్నారు. మరికొందరు దర్యాప్తు పూర్తి కాకముందే పెద్ద ఎత్తున రాజకీయ నిర్ధారణలకు వస్తున్నారు. అయితే సోషల్ మీడియా వ్యాఖ్యలను నిర్ధారిత సాక్ష్యాలుగా పరిగణించలేమని గుర్తుంచుకోవాలి. అవి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించవచ్చు గానీ, న్యాయపరమైన సత్యాన్ని కాదు. ఈ సంఘటన మరో పెద్ద ప్రశ్నను లేవనెత్తుతోంది. భారతదేశంలోని దేవాలయాలు, మఠాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాలు వంటి మత సంస్థల ఆర్థిక నిర్వహణ ఎంత పారదర్శకంగా ఉంది? భక్తుల విరాళాలు ఎలా వినియోగించబడుతున్నాయి? వార్షిక ఆడిట్ నివేదికలు ఎంతవరకు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి? మతం పేరుతో నడిచే సంస్థలు ప్రజా విశ్వాసాన్ని పొందుతున్నప్పుడు, వాటి జవాబుదారీతనం కూడా అంతే స్థాయిలో ఉండాలి. రామమందిరం వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థ విషయంలో ఈ ప్రమాణాలు మరింత కఠినంగా ఉండాలి. ఎందుకంటే ఇది కేవలం ఒక మత సంస్థ మాత్రమే కాదు; దేశ రాజకీయాలు, సంస్కృతి, చరిత్ర, సామాజిక భావోద్వేగాలతో ముడిపడి ఉన్న చిహ్నం. అందువల్ల చిన్న లోపం కూడా పెద్ద సంక్షోభంగా మారుతుంది. ఈ వివాదంలో అత్యంత బాధాకరమైన అంశం ఏమిటంటే, భక్తులు సమర్పించిన ప్రతి రూపాయి వెనుక ఒక విశ్వాసం ఉంటుంది. కొందరు తమ సంపాదనలో భాగం ఇస్తారు. కొందరు జీవితకాల పొదుపులను సమర్పిస్తారు. మరికొందరు భక్తి భావంతో బంగారం, వెండి, ఆభరణాలు అందిస్తారు. అలాంటి విరాళాల నిర్వహణలో అవకతవకల ఆరోపణలు రావడం ఆర్థిక నష్టానికి మించిన నైతిక నష్టం. కాబట్టి ఈ వ్యవహారంలో అసలు అవసరం రాజకీయ ఆరోపణలు కాదు, సంపూర్ణ సత్యావిష్కరణ. అరెస్టయిన వ్యక్తులు మాత్రమే బాధ్యులా? లేక పర్యవేక్షణలో ఉన్నతస్థాయి వైఫల్యాలు కూడా ఉన్నాయా? భద్రతా వ్యవస్థలు ఎందుకు విఫలమయ్యాయి? సీసీటీవీ పర్యవేక్షణలో లోపాలు ఎలా వచ్చాయి? బాధ్యత ఎక్కడ ఆగుతుంది? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాలి. రాముడి పేరు మీద నిర్మితమైన ఆలయంలో జరిగిన ఈ వివాదం చివరకు ఒకే సందేశాన్ని ఇస్తోంది. విశ్వాసం సంపాదించడం కష్టం; కోల్పోవడం చాలా సులభం. భక్తుల విశ్వాసాన్ని కాపాడాలంటే న్యాయం జరిగిందని చెప్పడం సరిపోదు. న్యాయం జరిగిందని ప్రజలకు అనిపించాలి. అదే అయోధ్యకు, అదే రామమందిరానికి, అదే భారత ప్రజాస్వామ్యానికి ఇప్పుడు ఉన్న అతిపెద్ద పరీక్ష.

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**

# మీడియా ఈవెంట్‌గా ఆధునిక యుద్ధం

జాన్ బోద్రియా అనే ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త, తత్వవేత్త ఆధునిక సమాజంపై అత్యంత ఆలోచింపజేసే విమర్శలు చేసిన వాళ్లలో ప్రముఖుడు. 1991లో ఆయన రాసిన 'ది గల్ఫ్ వార్ డిడ్ నాట్ టేక్ ప్లేస్' ('గల్ఫ్ యుద్ధం జరగలేదు') అనే వ్యాసాల సంపుటి సమకాలీన యుద్ధాల తీరును విశ్లేషించడానికి ఒక బలమైన సిద్ధాంతాన్ని అందిస్తున్నది. దీని ప్రకారం, ఆధునిక యుద్ధం అనేది పరస్పర ప్రాణనష్టం, భూభాగాల ఆక్రమణతో కూడిన సంప్రదాయ ఘర్షణ కాదు. అది మీడియా, సాంకేతికత ద్వారా నియంత్రించబడే ఒక హైపర్ రియల్ సంఘటన. ఇక్కడ భౌతిక వాస్తవికత స్థానాన్ని సిమ్యులేషన్ ఆక్రమిస్తుంది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ప్రస్తుత ఘర్షణల నేపథ్యంలో బోద్రియా ఆలోచనలు భవిష్యత్తును ముందే ఊహించినట్టుగా కనిపిస్తాయి. ఈ పుస్తకంలో అమెరికా-ఇరాక్ మధ్య 1990ల్లో జరిగిన యుద్ధం అసలు సంప్రదాయ అర్థంలో ఒక యుద్ధమే కాదు అని బోద్రియా విప్లవాత్మక వాదన చేశారు. అది కేవలం ముందే ప్రోగ్రామ్ చేయబడిన, ఒక పక్షానికి మాత్రమే పూర్తి లాభం చేకూర్చే సాంకేతిక, మీడియా ప్రదర్శన. అమెరికా నేతృత్వంలోని కూటమికి ఉన్న అత్యాధునిక సాంకేతికత, ప్రెసిషన్ బాంబులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రి, శాటిలైట్ నెట్‌వర్క్, సీఎన్ఎన్ చానల్ చూపించిన నియంత్రిత వార్తల వల్ల ఇరాక్ శక్తులు యుద్ధం మొదలు కాకముందే నిర్వీర్యమైపోయాయి. పాశ్చాత్య ప్రేక్షకులు టీవీల్లో కేవలం వీడియోగేమ్స్ లాంటి స్మార్ట్ బాంబుల దృశ్యాలను చూశారు తప్ప, ఇరాక్ ప్రజల మరణాలు, బాధలు మీడియాలో ఎక్కడా కనిపించలేదు. ఈ యుద్ధం ముందే గెలిచిన పందెం. ఇది కేవలం ప్రచ్ఛన్న యుద్ధం తర్వాతి కాలంలో అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి, ప్రదర్శించడానికి మాత్రమే ఉపయోగపడింది. బోద్రియా ఉద్దేశంలో నేడు మీడియా, సోషల్ మీడియాలో కృత్రిమ ప్రతిరూపాలు లేదా భ్రమలు ఎటువంటి మూలాధారం లేకుండానే స్వతంత్రంగా పుట్టుకొస్తున్నాయి. ఈ నకళ్లు ఎంత శక్తిమంతంగా మారాయంటే, అసలైన వాస్తవం కంటే ముందు ఇవే సమాజంలో




ప్రచారంలోకి వస్తున్నాయి. కాలక్రమేణా అసలు వాస్తవాన్ని పూర్తిగా రూపుమాపి తామే నిజమైన వాస్తవంగా చలామణి అవుతున్నాయి. దీనినే బోద్రియా హైపర్ రియాలిటీ (నిజం కంటే ఎక్కువ నిజంలా అనిపించడం) అన్నాడు. ఎంపిక చేసిన దృశ్యాల ద్వారా ప్రపంచ ప్రేక్షకులు ఒక వర్చువల్ థియేటర్‌లో భాగస్వాములవుతున్నారని, దీనివల్ల యుద్ధం కలిగించే నిజమైన మానవతా విధ్వంసాన్ని వాళ్లు గుర్తించలేకపోతున్నారని బోద్రియా అంటాడు. బోద్రియా సిద్ధాంతం వర్తమాన అంతర్జాతీయ సంక్షోభానికి, యుద్ధానికి స్పష్టంగా వర్తిస్తుంది. 1991 నాటి గల్ఫ్ యుద్ధం లాగే, ఈ యుద్ధం కూడా ఒక హైటెక్ మీడియా ప్రదర్శన. మీడియా, సోషల్ మీడియాల ద్వారా డ్రోన్ ఫుటేజ్, లైవ్ స్ట్రయిక్ వీడియోలు, క్షిపణి నిరోధక యానిమేషన్లు, అల్గారిథమిక్ న్యూస్ ఫీడ్స్, బ్రీఫింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ముంచెత్తాయి. ఆయుధ సంపత్తిలో అమెరికా--ఇజ్రాయెల్ దేశాలకూ, ఇరాన్‌కూ మధ్య సాంకేతిక అసమతుల్యత బోద్రియా చెప్పిన 'ముందే గెలిచిన యుద్ధం' భావనను గుర్తుకు తెచ్చింది. గెలుపు లేదా ప్రతిఘటన లేదా పాలనా నిర్మూలన అనే మీడియా కథనాల వెనుక క్షేత్రస్థాయిలో జరిగిన నిజమైన ప్రాణనష్టం, విధ్వంసం (ముఖ్యంగా ఇరాన్, లెబనాన్‌లో) మరుగున పడిపోయాయి. "గల్ఫ్ యుద్ధం జరగలేదు" అని బోద్రియా అన్నప్పుడు అక్కడ బాంబులు పడలేదనో లేదా ప్రాణనష్టం జరగలేదనో ఆయన ఉద్దేశం కాదు. ఆయన చెప్పేదల్లా క్షేత్రస్థాయిలో జరిగే యుద్ధానికీ, మీడియా మనకు టీవీలు, ఇంటర్నెట్ స్క్రీన్ల మీద చూపే యుద్ధానికీ అస్సలు సంబంధం ఉండదనే. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలనే తీసుకుంటే-- అత్యాధునిక క్షిపణి దాడులు, హైటెక్ సైనిక ప్రదర్శనలు, ప్రతీకార చర్యలన్నీ మనకు మీడియా/సోషల్ మీడియాల్లో ఒక హాలీవుడ్ సినిమా లాగానో లేదా ఒక వీడియో గేమ్ లాగానో కనిపిస్తాయి. మీడియా సృష్టించే ఈ దృశ్యరూపమే అసలైన యుద్ధంగా ప్రజల ముందుకు వస్తుంది. ఆధునిక యుగంలో సైనిక బలాల కంటే సమాచార దాడి, ప్రచారాల మాయాజాలమే యుద్ధాల గమనాన్ని శాసిస్తున్నది. యుద్ధ రంగంలో ఎవరు గెలిచారు, ఎంత నష్టం జరిగిందన్న నిజానిజాల కంటే, ఏ దేశం మీడియాను సమర్థంగా వాడుకుని ప్రపంచాన్ని తమవైపు తిప్పుకోగలిగింది అన్నదే ముఖ్యం అవుతున్నది. ఒకవైపు అత్యంత దారుణమైన దాడులు జరుగుతున్నట్లు దృశ్య రూపంలో వార్తలు వస్తుండగానే, మరోవైపు అంతే వేగంగా అంతర్జాతీయ ఒప్పందాలు, చర్చలు తెరవెనుక జరిగి పోతుంటాయి. ఈ గందరగోళంలో ఏది నిజమైన వ్యూహమో, ఏది కేవలం ప్రపంచాన్ని భ్రమల్లో ఉంచడానికి ఆడుతున్న నాటకమో గుర్తించడం సామాన్యుడికి అసాధ్యంగా మారుతోంది. 2018-2020 మధ్య కాలంలో ట్రంప్ ప్రసంగాలు, ఇరాన్ పట్ల ఆయన అవలంబించిన విధానాలను బోద్రియా సిద్ధాంతాల కోణంలో పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వ్యక్తమవుతాయి. అణ్వాయుధ ఒప్పందం (జేజీపీఓఏ) నుంచి అమెరికా వైదొలగడం, ఇరాన్‌పై గరిష్ఠ స్థాయి ఆంక్షలు విధించడం, 2020లో ఖాసిం సులేమానీని హతమార్చడం వంటి కీలక ఘటనావళిని బోద్రియా చెప్పిన మీడియా తంతు, భ్రమల (సిమ్యులేషన్) కోణంలో చూడవచ్చు. సులేమానీ వల్ల ముంచు కొస్తున్న ముప్పును అడ్డుకున్నామనో లేదా దేశానికి లభించిన ఘన విజయాలనో ట్రంప్ తన ట్వీట్లు, బ్రీఫింగ్‌ల ద్వారా నాటకీయంగా ప్రచారం చేసేవాడు. బోద్రియా దృష్టిలో ఇవన్నీ క్షేత్రస్థాయి నిజాలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా చలామణి అయ్యే ఒక కృత్రిమ వాస్తవికత సృష్టి మాత్రమే. ట్రంప్ శైలి, తప్పుడు వార్తల చుట్టూ సాగిన ఆయన ప్రవర్తన వాస్తవాల కంటే మీడియా సృష్టించిన ప్రతిబింబాలకు ఎక్కువ దగ్గరగా ఉంటాయి. బోద్రియా పరిభాషలో చెప్పాలంటే, యుద్ధం లేదా దానిని నివారించడం అనేది క్షేత్రస్థాయి వాస్తవికతగా కంటే కేవలం ఒక మీడియా ఈవెంట్‌గా మారిపోయింది.

## పోలియో చుక్కలు వేయించుకుందాం... బంగారు భవిష్యత్తును అందుకుందాం:





కోట. (ఇది నిజం ప్రతినిధి )రెండు పోలియో చుక్కలు ద్వారా చిన్నారుల బంగారు భవిష్యత్తును అందించిన వారవుతామని ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పువరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం కోట మండలం చెందోడు గ్రామంలోని జెడ్ పి పి పాఠశాల ప్రాంగణంలో పల్స్ పోలియో చుక్కలను చిన్నారుల కు వేశారు. రెండు పోలియో చుక్కలు చిన్నారులు యొక్క బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది అని తల్లిదండ్రులు వారి చిన్నారులను పోలియో కేంద్రానికి తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత వారిదే అన్నారు. తద్వారా పల్స్ పోలియో రహిత సమాజం సాధించేందుకు అవకాశం ఉందని లీలా మోహన్ కృష్ణ తెలిపారు. సమాజంలో పోలియో రహిత దేశంగా భారతదేశం నిలవాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలను మన పిల్లలకు వేయించి పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని సిబ్బందిని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు, ఐసిడిఎస్ అధికారులకు, అంగన్వాడి, ఆశా వర్కర్లు సిబ్బంది చేస్తున్న సేవలను అయన కొనియాడారు. పల్స్ పోలియో చుక్కలను వేయించుకుని పోలియో మహమ్మారిని తరిమికొడదామని చిన్నారులను కోరారు.

## రెండు చుక్కలు వేయిద్దాం పోలియోనుతరిమికొడదాం

**పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ**



సూళ్లూరుపేట (ఇది నిజం ప్రతినిధి ) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, గాండ్లవీధిలోని గణపతి నగర్ స్కూల్ వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశం పోలియో రహిత దేశముగా కొనసాగాలంటే తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వపు గ్రావెల్ రోడ్డును తలపిస్తున్నసూళ్లూరుపేట, కోటపోలూరు వయా . కోట, వాకాడు R & B రోడ్డు



సూళ్లూరుపేట (ఇది నిజం ప్రతినిధి )తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుండి కోటపోలూరు మీదగా వెళ్లే కోట,వాకాడు రోడ్డు మార్గం నరకప్రాయంగా ఉంది, నిత్యం వందల సంఖ్యలో కంపెనీ బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు,మోటార్ సైకిల్స్ ప్రయాణిస్తుండడంతో ఈ రోడ్డు అధ్వానంగా ఉందని ప్రయాణికులు తెలియజేశారు. తూర్పు కోటపోలూరు నందు=ఉదీ రోడ్డు పూర్వం గ్రావుల రోడ్డు వలె మారిపోయింది, మరియు అడ్డంగా డ్రైనేజీ కాలువను తవ్వడంతో కంపెనీలకు వెళ్లే కార్మికుల బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మోటార్ సైకిల్స్ ప్రయాణించేందుకు మరీ అధ్వానంగా ఉందని, సూళ్లూరుపేట ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఉందా... లేదా తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. సూళ్లూరుపేట నుండి కోటపోలూరు వెళ్లే మార్గ మధ్యలో రోడ్డు పొడవున పెద్ద పెద్ద గుంటలతో రోడ్డు అద్వానంగా తయారైందని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు తెలియజేస్తున్నారు.

## పల్లెల్లో కరెంటు కోతలు.. చిన్నారులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**రాత్రి 10:15 నుంచి తెల్లవారుజామున 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత.. ప్రజల ఆగ్రహం**

**సూళ్లూరుపేట నియోజకవర్గంలో అనేక మండలాల్లో కరెంటు కట్**

**అంతా మా ఇష్టం కరెంటు వస్తే ఇస్తాం??**



సూళ్లూరుపేట. (ఇది నిజం ప్రతినిధి)తిరుపతి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా రాత్రి 10:15 గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి, తెల్లవారుజామున 1:00 గంట తర్వాత మాత్రమే పునరుద్ధరిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. వేసవి వేడి కారణంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, నిద్ర కూడా లేక ప్రజలు అల్లాడుతున్న పరిస్థితి నెలకొంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలను నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. 24/7 గంటలు పనిచేయాలసిన విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్ లు నాట్ రీచబుల్, స్విచ్ ఆఫ్ అని రావడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కరెంటు కోతలపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## బిజెపి ప్రభుత్వ పాలనలో దొంగతనాలు, దోపిడీలు, నీట్, టెట్ వంటి పరీక్షలు రద్దు తప్ప అభివృద్ధి సూన్యం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**




సూళ్లూరుపేట అర్బన్ (ఇది నిజం ప్రతినిధి ) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం, సూళ్లూరుపేట లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ భారత దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు అవుతున్న వేలకోట్ల దొంగతనాలు, నీట్, టెట్ పరీక్షల రద్దు తప్ప భారతదేశం అభివృద్ధి దిశగా అడుగులు పడలేదని, రామ మందిరంలో 200 కోట్ల దొంగతనం జరిగితే ప్రధానమంత్రి గాని,రక్షణ మంత్రి గాని స్పందించలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజన్ సర్కారులో ఉన్న చంద్రబాబు నాయుడు గాని, పవన్ కళ్యాణ్ గాని మాట్లాడడం లేదని, కల్తీ నెయ్యితో అయోధ్యకు లక్ష లడ్డులు పంపారని చెప్పిన పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదో తెలపాలన్నారు. నీట్,టెట్ పరీక్షలు రెండు సార్లు రద్దు అవడంతో అనేకమంది విద్యార్థులు చనిపోతున్నారని, వీ+చీ=జు+ూ ఉన్న పేరును తొలగించి ఎదీ-+ =ూవీ + గా మార్చారే తప్ప చేసిన పనికి సరైన సమయంలో నగదు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవతల రాజధానిగా చెప్పుకునే అమరావతిని ఫ్రీ జోన్ గా చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో నిర్మించిన టిట్కో గృహాలను జాతికి అంకితం చేస్తామని చెప్పిన నాయకులు ఏమైపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో త్రాగునీరు లేని గ్రామాలు కోకొల్లలుగా ఉన్న బెల్టు షాపులు మాత్రం ప్రతి గ్రామంలోకి వెళ్ళగానే దర్శనమిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పై కార్యక్రమంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుపతి జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటీయూసీ నాయకులు సూళ్లూరుపేట నియోజకవర్గం పరిశీలకులు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర, సిపిఐ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

**ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.**



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి జూన్ 28. ః తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి,నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాయుడుపేట పట్టణంలోని భూపయ్య కాలనీలో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లు,అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



భక్తి, బంధం, ఆనందం... బారా షహీద్ దర్గా ప్రాంగణంలో ఒక అందమైన క్షణం. స్వర్ణాల చెరువు తీరాన కోర్కెలను రొట్టెలను వదిలి... ఆనందాన్ని సెల్ఫీలో దాచుకున్న అక్కాచెల్లెలు

## ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నాల్గవ శ్రీ జగన్నాథ రథయాత్ర లో సూళ్లూరుపేట పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని కృతార్థులు కండి



సూళ్లూరుపేట. అర్బన్(ఇది నిజం ప్రతినిధి) తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో 4వ శ్రీ జగన్నాథ రథయాత్ర జులై 16వ తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు రాఘవ కళ్యాణ మండపం షార్ బస్టాండ్ నుండి మొదలై రాత్రి 9:00 గంటలకు శ్రీ చెంగాళమ్మ ప్రక్కనే ఉన్న శ్రీనగర్ కాలనీ కు చేరుకుంటుందని శ్రీ జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు తెలిపారు. ఇస్కాన్ స్వాములు ముఖ్య అతిథిగా పాల్గొని వారి సందేశాన్ని అందిస్తారని తెలిపారు. రథయాత్ర జరిగే సమయంలో భక్తులందరికీ విందు భోజన ప్రసాదాలు, రథానికి విద్యుత్, పూల అలంకారము జగన్నాథ బలదేవ సుభద్రాలకు దుస్తులు ఆభరణములు, రథయాత్ర మార్గమంతా ప్రసాదం ప్యాకెట్ల వితరణ జరుగుతుందని, రథానికి ముందు రంగవల్లులు, కోలాట భజన బృందముల వేషధారణలు ఉంటుందని తెలిపారు. శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి సూళ్లూరుపేట పుర ప్రజలు, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథుని కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఇస్కాన్ టెంపుల్ మరియు శ్రీ జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు తెలిపారు.

## 93 శాతం ముగిసిన పల్స్ పోలియో



సీతారామపురం (ఇది నిజం ప్రతినిధి) స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం జరిగిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం 93 శాతం ముగిసిందని మెడికల్ ఆఫీసర్ ఏ. న్ ్వ ప్రా ్న ెం డ్ి తెలిపారు. సుమారు 2058 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు గాను 1907 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి నేడు రేపు రెండు రోజులపాటు ఇంటింటికి తిరిగి పూర్తి చేస్తామన్నారు. మండలంలో మొత్తం 15 పోలియో బూత్ లు, ఒకట్రాన్సిస్ట్ బూత్ (బస్టాండ్ ),ఒక

మొబైల్ బూత్ లలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం లో తహాసిల్దార్ షేక్. ఫజీహ ,ఎంపీడీవో చిన్న చెన్నారావు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల్,హెల్త్ సూపర్ వైజర్, ఏఎన్ఎంలు, ఎం పి హెచ్ ఎ లు, ఎమ్ ఎల్ హెచ్ పి ఎస్, అంగనవాడి కార్య కర్తలు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 ఏళ్ళ లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ః

**కురుగొండ పి,ఎసి,ఎస్ చైర్ పర్సన్ డా. దారా అంకయ్య.**

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి ఓజిలి మండలం ఇది నిజం ప్రతినిధి. జూన్ 28ః తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజీల మండలం కోరుకొండ గ్రామంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న ప్రతి తల్లి వారికి పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని కురుగొండ పిఎసిఎస్ చైర్పర్సన్ డాక్టర్ దారా అంకయ్య అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓజిలి మండలంలోని కురుగొండ ఆయుర్వేద వైద్యశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దారా అంకయ్య పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా వివిధ రకాల వ్యాధులకు దూరంగా ఉండడం తోపాటు ఆరోగ్య భద్రత ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వలపాలెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి.



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి జూన్ 28 :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెం గ్రామం లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ ఆదేశాల మేరకు నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు జువ్వలపాలెం గ్రామంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు చుక్కలు మన పిల్లల ఆరోగ్యానికి సంపూర్ణ రక్షణ

**నిండు జీవితానికి రెండు చుక్కలు.**

**బత్తలవల్లం పంచాయతీలో ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించి న సత్యవేటి సుబ్బు :**




సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి వరదయ్యపాలెం మండలం ఇది నిజం ప్రతినిధి. :తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం గ్రామ పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం అయింది, ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పార్టీ పంచాయతీ అధ్యక్షులు సత్యవేటి సుబ్బు,మరియు మురుగేష్,ఎ యన్ యం కవిత వారి సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు కార్యక్రమన్ని ప్రారంభించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులు సత్యవేటి సుబ్బు మాట్లాడుతూబత్తలవల్లం పంచాయతీలో ప్రారంభమైన ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ పిల్లలకి పోలియో చుక్కలు వేపించాలని చిన్నతనంలో తల్లిదండ్రులు తీసుకునే చిన్న జాగ్రత్త.బిడ్డ జీవితాన్ని పోలియో పీడనం లేకుండా కాపాడుతుది.భారతదేశ భవిష్యత్తును ఆరోగ్యవంతమైన పౌరులుగా మార్చాలంటే ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు తప్పనిసరి.పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి సామాజిక బాధ్యత. అర్హులైన ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వేయించడం మరువకండి అని ఆయన తెలిపారు.

# నాయుడుపేట 5వ వార్డు బిరదవాడలో పల్స్ పోలియో సక్సెస్చిన్నారులకు చుక్కల మందు వేసిన వైద్య సిబ్బంది.

**అంగన్‌వాడీ టీచర్ పనబాక గంగాభవాని ఆధ్వర్యంలో**
**సజావుగా సాగిన పోలియో చుక్కల పంపిణీ.**
**బిరదవాడలో వంద శాతం లక్ష్యమే ధ్యేయముతో సమన్వయంతో**
**పల్స్ పోలియోను విజయవంతం చేసిన ఏఎన్ఎం శిరీష, ఆశా పద్మ.**



సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ నాయుడుపేట అర్బన్ ఇది నిజం ప్రతినిధి జూన్ 28తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో జాతీయ పల్స్ పోలియో భాగంగా ఆదివారం నాయుడుపేట టౌన్ 5వ వార్డు బిరదవాడ అంగన్‌వాడీ కేంద్రంలో పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమం అత్యంత సజావుగా, విజయవంతంగా సాగింది. వార్డు పరిధిలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులందరికీ పోలియో రహిత భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ఇక్కడి సిబ్బంది ముమ్మరంగా శ్రమించారు.సమన్వయంతో పోలియో చుక్కల పంపిణీబిరదవాడ అంగన్‌వాడీ టీచర్ పనబాక గంగాభవాని నేతృత్వంలో ఈ కేంద్రంలో ప్రత్యేక పోలియో బూత్‌ను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే వార్డులోని తల్లిదండ్రులు తమ చిన్నారులను పెద్ద ఎత్తున ఈ కేంద్రానికి తీసుకువచ్చారు. స్థానిక ఏఎన్ఎం శిరీష , ఆశా వాలంటీర్ చెంబేటి పద్మ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, కేంద్రానికి వచ్చిన ప్రతి చిన్నారికి ఎంతో ఓర్పుతో పోలియో చుక్కలు వేసి, చుక్కల మందు వేయించుకున్న పిల్లల వేలికి మార్కర్లతో గుర్తులు పెట్టారు.అంగన్‌వాడీ టీచర్ గంగాభవాని, వైద్య సిబ్బంది ముందుగానే వార్డు పరిధిలోని ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించడంతో ఈరోజు కేంద్రంలో లబ్ధిదారుల స్పందన చాలా బాధ్యతాయుతంగా కనిపించింది. వార్డులోని ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జంగాలపల్లి గ్రామంలో ఏరువాక కార్యక్రమం

**రైతు సోదరులకుఅందరికీ ఆహ్వానం...**



దుత్తలూరు (ఇదినిజం ప్రతినిధి ): సోమవారంఉదయం 9 గంటలకు దుత్తలూరు మండలం, భైరవరం గ్రామ పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో ఏరువాక" కార్యక్రమం ఘనంగానిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు గౌరవనీయులు..! కాకర్ల సురేష్ హాజరవుతారుకావున ఉదయగిరి నియోజకవర్గం లోని తెలుగుదేశం–జనసేన–బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సోదరులు, కూటమి సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరైఈ కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగామేకపాటి మాల్యాద్రి నాయుడు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు.. తెలియజేసారు.

# సమాచార సేకరణ కమిటీలో సంగం జనసేన నేత దాడి భాను కిరణ్‌కు చోటు...




ఆత్మకూరు (ఇదినిజం ప్రతినిధి ):జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 28 మందిని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎంపిక చేశారు. ఈ కమిటీలో ఆత్మకూరు నియోజకవర్గం, సంగం మండలానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దాడి భాను కిరణ్‌కు స్థానం కల్పించారు.ఈ సందర్భంగా మంగళగిరిలో నిర్వహించిన సమావేశంలో పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా దాడి భాను కిరణ్ బాధ్యతల పత్రాన్ని స్వీకరించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంగం మండల జనసేన నాయకులు, కార్యకర్తలు దాడి భాను కిరణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలి





మంచిర్యాల, జూన్ 28,ఇదినిజం ప్రతినిధినిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఖాళీ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన డీవైఎఫ్ఐ మంచిర్యాల జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, రెండేళ్లలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. సమగ్ర జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఉద్యోగాలు కల్పించే వరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తులు స్వీకరించినప్పటికీ అర్హులకు రుణాలు మంజూరు చేయడం లేదని, దరఖాస్తుదారులందరికీ స్వయం ఉపాధి రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు పది లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి అరిగేలా మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్, జిల్లా నాయకులు సంజీవ్, ప్రేమ్‌కుమార్, సజీవన్, రాజశేఖర్, ప్రదీప్, అనిల్, రమేష్, భీమేష్, మనస్విని, మణిదీప్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సహకారంతో సర్ ఎన్యుమరేషన్ విజయవంతం చేయాలివైస్ చైర్మన్ కోనాధని కుమార్



మధిర జూన్ 28ఇదినిజం ప్రతినిధిఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనాధని కుమార్ పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర మున్సిపాలిటీ పరిధిలోని సంబంధిత డివిజన్‌లో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ సర్ ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హ ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి నిర్ణీత గడువులోపు ఫారాలను సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు. ఎవరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజల సహకారంతో ప్రతి ఓటు హక్కును పరిరక్షించవచ్చని అన్నారు.కార్యక్రమంలో బీఎల్ఓ గౌస్య బేగం, బీఎల్ఏ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు గుండెమెడ బాలాజీ, బాహటో శ్రీనివాసరాజు, నల్లమోతుల శ్రీను, బొడ్డు నాగేశ్వరరావు, సతీష్, సిద్ధంశెట్టి సందీప్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమంతొలి రోజే 98 శాతం లక్ష్యం పూర్తి



మధిర టౌన్, జూన్ 28 ఇదినిజం ప్రతినిధి మధిర మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగింది. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు వేశారు. తొలి రోజే 98 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.మండలంలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో 3,348 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా, దెందుకూరు పీహెచ్‌సీ పరిధిలో 1,449 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. దీంతో మొత్తం మధిర మండలంలో 4,797 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు అందించి 98 శాతం నమోదు చేశారు.మధిర పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులను కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు కూడా సహకరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ, తొలి రోజు మంచి స్పందన లభించిందని తెలిపారు. ఇంకా మిగిలిన చిన్నారులకు సోమవారం, మంగళవారం ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడం ద్వారా నూరు శాతం లక్ష్యాన్ని సాధిస్తామని పేర్కొన్నారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజల సహకారం ఎంతో ఉందని వైద్య అధికారులు తెలిపారు.

# అబ్దుల్లాపూర్‌మెట్ యూపీహెచ్‌సీలో పల్స్ పోలియోకు విశేష స్పందన




రంగారెడ్డి జిల్లా ।ఇదినిజం ప్రతినిధి జూన్ 28:107 శాతం లక్ష్య సాధన.. పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం : డాక్టర్ ప్రియాంక తాల్క (సిఏఎస్)జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమానికి సంబంధించి విడుదల చేసిన అధికారిక నివేదిక ప్రకారం, 0--5 సంవత్సరాల లోపు 39,509 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ధారించగా, మొత్తం 42,447 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 107 శాతం లక్ష్యాన్ని అధిగమించారు.ఈ కార్యక్రమం కోసం 114 పోలియో బూత్‌లు, 3 మొబైల్ బృందాలు, 4 ట్రాన్సిట్ బృందాలు ఏర్పాటు చేసి, ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక తాల్క (జూూ), మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్‌సీ అబ్దుల్లాపూర్‌మెట్ మాట్లాడుతూ, పోలియో అనేది టీకాతో పూర్తిగా నివారించగల వ్యాధి అని పేర్కొన్నారు. భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, భవిష్యత్తులో వైరస్ పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పిల్లలకు గతంలో సాధారణ టీకాలు వేయించినప్పటికీ, ప్రతి పల్స్ పోలియో రౌండ్‌లో ప్రభుత్వం అందించే రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా రోగనిరోధక శక్తి మరింత బలోపేతం అవుతుందని ఆమె వివరించారు.ఈ విజయవంతమైన కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు స్థానిక ప్రజల సహకారం అభినందనీయమని డాక్టర్ ప్రియాంక తాల్క తెలిపారు.ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని, ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు.“రెండు పోలియో చుక్కలు… జీవితాంతం రక్షణ” అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేసి, తెలంగాణను శాశ్వత పోలియో రహిత రాష్ట్రంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ ప్రియాంక తాల్కా (CAS) విజ్ఞప్తి చేశారు.

# నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ....

## రొట్టెల పండుగలో మూడో రోజు భక్తులతో కిక్కిరిసిన దర్గా ప్రాంగణం

- తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలు, సూదూర ప్రాంతాల నుంచి భారీగా విచ్చేసిన భక్తులు
- మెయిన్ గేట్ దాటి బయట రోడ్డు వరకు క్యూ లైన్లలో కొనసాగుతున్న భక్తుల రద్దీ...
- స్వర్ణాల చెరువు 9 ఘాట్ల వద్ద కిక్కిరిసిన భక్తులు
- ఉద్యోగం, వివాహం, సంతాన రొట్టెలకు డిమాండ్
- దర్గాలో విస్తృతమైన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు
- పోలీస్ కమాండ్ కంట్రోల్ సేవలు అమోఘం... 24 గంటలూ మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తప్పిపోయిన వారిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు
- 24 గంటలు శ్రమిస్తూ, దర్గాను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులు










నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ): కులాలకు అతీతంగా, మతసామరస్యాన్నీ తెలిపే గొప్ప పుణ్యక్షేత్రం బారా షహీద్ దర్గా అని సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పవిత్ర బారా షహీద్ దర్గాని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి దర్శించి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్న అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన నాటి నుండి రాష్ట్రం అన్ని విధాలా బాగుపడాలని, అభివృద్ధి చెందాలని ఆ అల్లాను కోరుకున్నట్లు శాసనసభ్యులు తెలిపారు.2014 ముందు దర్గాను దర్శించిన వారు రొట్టెల పండగ సందర్భంగా నాలుగు లక్షలు ఉండేవారని నేడు 18 లక్షలకు చేరుకునిందని ఆయన తెలిపారు. కారణం కేవలం మౌలిక వసతులు కల్పనతో పాటు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ , స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషి ఎంత ఉన్నదని ఆయన తెలిపారు.అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తతో వ్యవహరించి సరైన వసతులు కల్పించారని తెలిపారు. రోడ్లు ఉంచడంతోపాటు భక్తులకు అనుగుణంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం త్రాగునీటి వసతి అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచారన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కృషితో కసుమూరు దర్గా వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది అన్నారు. పారాషహీద్ దర్గా నెల్లూరులో ఉండడం నెల్లూరు వాసుల కు ఎంతో గర్వకారణమని అదేవిధంగా పవిత్ర పుణ్యక్షేత్రం అని ఆయన కొనియాడారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పారషహీద్ దర్గాలో భక్తులకు మరిన్ని వసతులు కల్పించనున్నామని, ఇప్పుడు జరిగిన సంఘటనలు ఏమైనా ఉంటే వాటిపై విశదీకరించి రానున్న రోజుల్లో వాటిని తిరిగి జరగనీయకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దర్గా ప్రాంగణం చాలా చిన్నదిగా ఉన్నదని, దానిని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాత్రి జరిగిన గంధమహోత్సవం కార్యక్రమంలో లక్షల మంది పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. భక్తుల తాకిడి ఎక్కువ ఉన్నప్పటికీ పోలీసులు అప్రమత్తతతో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అంతేకాకుండా తప్పి పోయిన వారిని వారి సంబంధీకులకు సాంకేతికతను ఉపయోగించి అప్పజెప్పడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో దర్గా చైర్మన్ మునీర్ అహ్మద్, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి మంత్రి తుమ్మల



మధిర, జూన్ 28 (ఇదినిజం ప్రతినిధి): మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాపూర్‌లో బీసీల మహార్యాలీ..

## కులగణనపై కేంద్రానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక







చంద్రాపూర్, జూన్ 28, (ఇదినిజం ప్రతినిధి): బీసీ కులగణనను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ మహార్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు. దేశవ్యాప్తంగా బీసీల జనాభా లెక్కలు నమోదు చేయకుండా వారి హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. బీసీ కులగణన చేపడతారా, లేక అధికారాన్ని వదులుకుంటారా అనే విషయాన్ని ఢిల్లీ పాలకులు తేల్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే డిసెంబర్ నెలలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో లక్షలాది మందితో "బీసీ సింహగర్జన" నిర్వహిస్తామని ప్రకటించారు. అలాగే బీసీ డిమాండ్ల సాధన కోసం రైతు ఉద్యమ తరహాలో ఢిల్లీలోని ఎర్రకోటను ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. జంతువుల లెక్కలు తీసే ప్రభుత్వాలు, బీసీల లెక్కలు మాత్రం తీసేందుకు ఎందుకు వెనుకాడుతున్నాయని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన వాటా కల్పించకపోతే దేశవ్యాప్తంగా మరో భారీ ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బీసీల హక్కులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ మహార్యాలీలో మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల నుంచి బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ కులగణనకు అనుకూలంగా నినాదాలు చేశారు.

# అగస్త్యపీఠం సుగుణానంద మహర్షిని దర్శించిన యోగ సభ్యులు



మధిర,(ఇదినిజం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలో గల రిక్రియేషన్ క్లబ్లో యోగా శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం నాడు యోగా గురుజి శివానంద ఆధ్వర్యంలో యోగ సాధకులు ఆదివారం వీరులపాడు మండలం నరసింహారావుపాలెం లో వేం చేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ సుగుణానంద గాయత్రీ దేవి గారి ఆశ్రమానికి తీసుకువెళ్లి సుప్రసిద్ధ సిద్ధయోగి మరియు శ్రీ అగస్త్య పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆధ్యాత్మిక మార్గదర్శనం, గాయత్రి మహా పురశ్చరణ మరియు గోరక్షణ కార్యక్రమాలు స్వామీజీ నిర్వహిస్తున్న సుగుణానంద మహర్షి పీఠానికి సంబంధించిన ముఖ్య విశేషాలు ఆధ్యాత్మిక ప్రయాణం తన 13 వ ఏట హిమాలయాలకు వెళ్లి యోగ సాధన చేసిన విషయాలను తెలిపారు. వీరి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ అగస్త్య పీఠం ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామంలో వేంచేసి ఉన్నది. ఈ పీఠం ద్వారా నిత్య అగ్నిహోత్రం ,అఖండ దీపం మరియు గోరక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. యోగా సాధకుల అనేక ఆధ్యాత్మిక ప్రశ్నలకు స్వామీజీ సావధానంగా సమాధానాలు ఇచ్చి యోగా సాధకులను సంతృప్తి పరిచారు. తదుపరి యోగ గురూజీ శివానంద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా యోగ అనేది దైనందిక జీవితంలో యోగ అత్యంత ఔషధము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేసినారు.

# వరంగల్‌లో చిరుతపులి కలకలం..



వరంగల్, జూన్ 28 : (ఇదినిజం ప్రతినిధి): వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండలం రాగంపేట గ్రామంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. గ్రామంలోని ఓ రైసుమిల్లులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో చిరుతపులి సంచరిస్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో స్థానిక ప్రజలు అప్రమత్తమయ్యారు. అదే సమయంలో సమీపంలోని పామాయిల్ తోటల్లో చిరుతపులి అడుగుల ముద్రలను గుర్తించిన గ్రామస్థులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు పాదముద్రలను పరిశీలిస్తూ చిరుత సంచారాన్ని నిర్ధారించే ప్రయత్నం చేస్తున్నారు. చిరుత వేట కోసం గ్రామ పరిసర ప్రాంతాలకు వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. అలాగే పశువులను బయట వదిలేయకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని హెచ్చరించారు. అటవీ శాఖ సిబ్బంది చిరుత కదలికలపై నిఘా పెంచి, గ్రామ పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రాగంపేట గ్రామంలో చిరుత సంచారంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.




# మెస్సీ..మ్యాజిక్!

## జోర్డాన్‌పై 3-1 గోల్స్‌తో అర్జెంటీనా విజయం

ఫిఫా ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా లీగ్ దశను ఓటమన్నదే లేకుండా అజేయంగా ముగించింది. గ్రూప్-జెలో భాగంగా జోర్డాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్జెంటీనా 3-1 తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. అర్జెంటీనా తరఫున గివాని సెల్సో (19వ నిమిషం), లుటారో మార్టినేజ్ (31వ నిమిషం), లియోనల్ మెస్సీ (80వ నిమిషం)లో గోల్స్ సాధించగా, జోర్డాన్ తరఫున మూసా అల్ తమారీ (55వ నిమిషం) ఏకైక గోల్ చేశాడు. లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన అర్జెంటీనా 9 పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నాకౌట్‌కు అర్హత సాధించింది. అర్జెంటీనాతో పాటు ఆస్ట్రియా, అల్జీరియా కూడా తదుపరి రౌండ్‌కు చేరుకోగా, ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమిపాలైన జోర్డాన్ ఇంటిబాట పట్టింది. ఇక నాకౌట్‌లో మెస్సీ సేన తొలిసారి ఫిఫా ప్రపంచకప్‌లో రౌండ్ ఆఫ్ 32కు చేరిన కేప్ వెర్డెతో పోరుకు సిద్ధమైంది.

**ఈ మ్యాచ్‌లోనూ మెస్సీ సూపర్ గోల్**

**ప్రపంచ కప్‌లో ఇప్పటికే 19 గోల్స్ చేసిన రికార్డు**



### మెస్సీ గోల్ హైలైట్‌గా

ఆట 60వ నిమిషంలో మైదానంలోకి అడుగుపెట్టిన మెస్సీ 83వ నిమిషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. జోర్డాన్ జట్టుతో పాటు గోల్ కీపర్‌ను బోల్తా కొట్టిస్తూ మెస్సీ కొట్టిన గోల్ హైలైట్‌గా నిలిచింది. మెస్సీ కొట్టిన గోల్‌ను చూసి జోర్డాన్ గోల్‌కీపర్ ఆశ్చర్యపోవడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

### మరో రికార్డ్

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన అద్భుతమైన కెరీర్‌లో మరో చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఏడు మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆదివారం డల్లాస్ స్టేడియంలో జోర్డాన్‌తో జరిగిన ఫైనల్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్‌లో మెస్సీకి మొదట తుది జట్టులో చోటు దక్కలేదు. అయితే, ఆట 60వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఆట 80వ నిమిషంలో లభించిన ఫ్రీకిక్‌ను అద్భుతంగా గోల్‌గా మలిచాడు. దీంతో అర్జెంటీనా విజయాన్ని ఖాయం చేయడమే కాకుండా తన రికార్డుల జాబితాను మరింత పెంచుకున్నాడు.

### ప్రపంచ కప్ లో 19 గోల్స్

ఈ గోల్‌తో ప్రపంచకప్ టోర్నమెంట్లలో మెస్సీ మొత్తం గోల్స్ సంఖ్య 19కి చేరింది. తద్వారా ఆల్‌టైమ్ రికార్డును మరింత మెరుగుపరుచుకున్నాడు. అంతేగాక ప్రస్తుత గోల్డెన్ బూట్ రేసులో కైలియన్ ఎంబాపే, ఉస్మాన్ డెంబెలె, వినిసియస్ జూనియర్, ఎర్లింగ్ హాలాండ్ వంటి స్టార్ ఆటగాళ్ల కంటే రెండు గోల్స్ ఆధిక్యంలో ఉన్నాడు. ఇది మెస్సీకి ఆరవ ఫిఫా వరల్డ్ కప్ (2006, 2010, 2014, 2018, 2022, 2026). ఆరు ప్రపంచకప్‌లలో పాల్గొన్న ఏకైక ఆటగాడిగా కూడా మెస్సీ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం నాకౌట్ రౌండ్లకు అర్జెంటీనా చేరుకోవడంతో మెస్సీ తన రికార్డులను మరింతగా పెంచుకునే అవకాశం ఉంది.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద నిరసన




మాచర్ల..కారంపూడి..జూన్28..(ఇదినిజం ప్రతినిధి):.మండల కేంద్రమైన కారంపూడి వినుకొండ రోడ్లో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ లాకౌట్ ప్రకటన నేపథ్యంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులతో కలిసి ఆదివారం ఫ్యాక్టరీని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం వెంకటసుబ్బయ్య సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులపై యాజమాన్యంతో చర్చలు జరిపి, అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఏఐటీయూసీ నాయకులు వెల్లడించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేడ హనుమంతరావు ఏఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డిఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బూదాల శీను, గౌరవ అధ్యక్షుడు కోమేర వెంకట్రావు, నియోజకవర్గ కార్యదర్శి మిద్దె పోగు బాబురావు, సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా, రెంటచింతల మండల కార్యదర్శి కేతావతు రంగా నాయకులు, మండల సహాయ కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శీను నాయక్, ఏఐటియుసి జిల్లా నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాసరావు రావిపూడి ఏసు పాదం, దళిత హక్కుల పోరాట సమితి నాయకుడు కందుకూరి కిరణ్ పాల్గొన్నారు.

# పోలియోను తరిమి కొట్టండి..



బాపట్ల,జూన్ 28, (ఇదినిజం ప్రతినిధి):బాపట్ల న్యూ బస్టాండ్ ఆవరణలో పోలియో కార్యక్రమంలో భాగంగా పోలియో చుక్కలును చిన్నారులకు చేసిన బాపట్ల జిల్లా డిపో మేనేజర్ సింహాద్రి రాంబాబు. పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలని,దీనికి గాను ప్రతి ఒక్కరూ బాధ్యతగా సున్నా నుండి ఐదు సంవత్సరాల చిన్నారులను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించడం ద్వారా చాలా మంచి జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరినారు. నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ ఆవల వెంకటేశ్వర్లు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు,రోజు సంస్థ కార్యదర్శి పి. ప్రసాద్ రావు,ఆర్టిఐ ప్రతినిధి ప్రసాదరావు వి.వీరస్వామి తదితరులు పాల్గొని కొత్త బస్టాండ్ వద్ద ప్రయాణికుల పిల్లలను కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలను వేయించినారు నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ తరఫున బిస్కెట్లు ప్యాకెట్లను పంపిణీ చేసినారు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల సేవ పట్ల డిపో మేనేజర్ సింహాద్రి రాంబాబు అభినందనలు తెలిపినారు.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి

## మానవత' జనరల్ బాడీ సమావేశంలో వక్తలు




బాపట్ల, జూన్ 29, (ఇదినిజం ప్రతినిధి):బాపట్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ బాడీ సమావేశం స్థానిక ఈకో హౌస్ నందు సంస్థ అధ్యక్షులు డాక్టర్ పంగులూరి హరి ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ చైర్మన్ డాక్టర్ బి.శరత్ బోస్ మాట్లాడుతూ.. సమాజంలో మానవతా సేవా సంస్థ అందిస్తున్న సేవలను మరింత విస్తృత పరచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో పేదలకు చేయూతనిస్తూ ముందుకు వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో సంస్థ తరపున చురుకుగా పాల్గొని వాటిని విజయవంతం చేయాలని ఆయన సభ్యులను కోరారు.?అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు వార్షిక కార్యకలాపాల నివేదికను సమర్పించారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి సంస్థ అనేక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమైందని తెలిపారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, మాదకద్రవ్యాల నివారణ, బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు, పల్స్ పోలియో వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం వల్ల ప్రభుత్వ అధికారుల మన్ననలు లభించాయని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'యోగాంధ్ర 2026' కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను మానవత సంస్థకు ప్రతిష్టాత్మక అవార్డు లభించిందని ఆయన సగర్వంగా ప్రకటించారు.?ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి కోసం పలువురు దాతలు తమ వంతు ఆర్థిక సాయాన్ని విరాళంగా అందజేశారు. బృందావనం హిందూ స్మశాన వాటికలో నూతన అంతిమ రథం ఏర్పాటు కొరకు సంస్థ సభ్యురాలు పొత్తూరు సుభాషిని దంపతులు రూ. 20,000, సంస్థ వైస్ చైర్మన్ జి. శాంతారామ్ రూ. 10,000, మరియు యోగా కృష్ణారావు రూ. 10,000 విరాళాలను సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో స్పందించి విరాళాలు అందించిన దాతలను సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ జి. శాంతారామ్, ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావుతో పాటు హైకోర్టు న్యాయవాది తోట రామాంజనేయులు, ట్రెజరర్ సిహెచ్. కేశవులు, ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వి. జ్యోత్స్న, శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మరియు నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ ఆవల వెంకటేశ్వర్లు, వి. ప్రసాద్, టి. నాగప్రసాద్, బాజీ, డాక్టర్ సింగారావు, సిహెచ్. సురేంద్ర, మూర్తి, సమీరా తదితర సభ్యులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి:

## చల్లా మధుసూదన్ రావు

విజయవాడ, జూన్ 28: (ఇదినిజం ప్రతినిధి):పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (APSCPCR) గౌరవ సభ్యుడు చల్లా మధుసూదన్ రావు అన్నారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజయవాడలోని కృష్ణలంక వంగవీటి మోహనరంగా రావు బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా చల్లా మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని, ఆరోగ్యవంతమైన బాలలే రాష్ట్రానికి,




దేశానికి బంగారు భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్కే రుక్సానా సుల్తానా బేగం మాట్లాడుతూ, మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు ఆరోగ్య శాఖ సమన్వయంతో జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. కార్యక్రమ విజయానికి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని కోరారు.కృష్ణలంక మెడికల్ ఆఫీసర్ డా. పి. అలేఖ్య మాట్లాడుతూ, పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, ఐదేళ్లలోపు పిల్లలకు ప్రతి సారి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వి. దుర్గాప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ ఆర్. సుహాసిని, ఏఎన్ఎం ఎల్. ఉషా, ఆశా వర్కర్ పి. పద్మావతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సి.హెచ్. శ్యామలత తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పనులను పరిశీలించిన వీఎంసీ కమిషనర్



విజయవాడ, ((ఇదినిజం ప్రతినిధి):విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం హనుమాన్‌పేట పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ఫారాలను త్వరగా పంపిణీ చేసి, సేకరించిన ఫారాల డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫారాల పంపిణీ 95 శాతానికి పైగా పూర్తైనట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ పి. సత్యకుమారి, బీఎల్‌వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర, స్వచ్ఛమైన ఓటరు జాబితా లక్ష్యంగా ఎస్ఐఆర్: కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ, జూన్ 28: (ఇదినిజం ప్రతినిధి):అర్హులైన ఏ ఒక్క ఓటరూ జాబితా వెలుపల లేకుండా, అనర్హులు జాబితాలో లేకుండా సమగ్ర, స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చేపట్టినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించిన కలెక్టర్, బీఎల్‌వోల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 16,27,555 ఎన్యూమరేషన్ ఫారాలు (94.99 శాతం) పంపిణీ చేయగా, 2,48,289 ఫారాల డిజిటైజేషన్



పూర్తైనట్లు వెల్లడించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులకు సూచించిన కలెక్టర్, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఓటర్లకు సమాచారం, మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం కోసం ఎన్నికల సంఘం 1950 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం



మధిర జూన్ 28 (ఇదినిజం ప్రతినిధి):, చింత ఈనెల 30న చింతకానిలో సీఎం రేవంత్‌రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'భారీ వర్షాలొచ్చినా సభ విజయవంతం కావడం ఖాయం కానిరాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భారీ బలగంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను అంగుళం అంగుళం వీక్షించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్లతో అద్భుతమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి పైసలు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ, ఏ విపత్తు ఎదురైనా ఈ సభ అనుకున్న దానికంటే డబుల్, త్రిబుల్ సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్ సాహసోపేత నిర్ణయం తీసుకుని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మానవీయ కోణంలో కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. కేవలం కొనడమే కాకుండా, కొన్న వారం రోజుల లోపలే రైతుల అకౌంట్లలో పైసలు వేసిన నిఖార్సైన రైతు పక్షపాత ప్రభుత్వం ఇది అని కొనియాడారు.రైతు ద్రోహులే నేడు కపట ప్రేమికులు!గత పదేళ్ల పాలకుల తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్ర, రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ఈ ప్రభుత్వంపై అనవసరంగా అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తమ వైపు చూడటం లేదనే తీవ్ర ఫ్రస్టేషన్‌లోనే వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఇదే ఖమ్మం పట్టణంలో గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, నడిరోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరవరు. నాడు రైతులను విస్మరించి, హింసించిన వాళ్లే.. నేడు మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు" అని హెచ్చరించారు. జిల్లా సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా మలుస్తామన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో రికార్డు స్థాయి ప్రగతిలిఈ ప్రభుత్వం పేద ప్రజలందరికీ అండగా ఉండే ఇందిరమ్మ రాజ్యమని సభ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 72,000 ఉద్యోగాలు ఇచ్చామని, రాబోయే రోజుల్లో మరిన్ని వేలాది నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సాగుతున్నాయన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని, రూరల్ ప్రాంతాలకు 2.5 లక్షలు, అర్బన్ కు లక్ష ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని, రహదారుల అభివృద్ధి కోసం రూ. 22,000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం విశేషమని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం వినతుల స్వీకరణ



విజయవాడ, జూన్ 28:(ఇదినిజం ప్రతినిధి): ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం--పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ఈ నెల 29వ తేదీ సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.అలాగే, అర్జీదారులు తమ ఫిర్యాదులను వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, ఇతర వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.



# ప్రభాస్ ఫౌజీ రిలీజ్ డేట్ లాక్..

- డిసెంబర్‌లో బాక్సాఫీస్‌పై రెబెల్ దండయాత్ర!
- చివరి దశలో షూటింగ్ పార్ట్



రెబెల్ స్టార్ ప్రభాస్, క్లాసిక్ డైరెక్టర్ హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పీరియడ్ డ్రామా ఫౌజీ గురించి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ దాదాపు ఫైనల్ చేసేశారు. ఈ సినిమాను డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురావడానికి టీమ్ ఫిక్స్ అయిందట. ఇక దీనికి సంబంధించినఅఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా చాలా త్వరలోనే రాబోతోంది. దర్శకుడు హను రాఘవపూడి ఈ సినిమాను దేశభక్తి నేపథ్యంలో హృదయాన్ని హత్తుకునే బలమైన ఎమోషన్లతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మెజారిటీ పార్ట్ పూర్తయిపోయింది. ఇక ప్రస్తుతం సినిమా పనులు శరవేగంగా చివరి దశకు చేరుకుంటున్నాయి. డిసెంబర్ రిలీజ్ విండోను టార్గెట్ పెట్టుకోవడంతో, మేకర్స్ అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేయడానికి కూడా ప్లాన్ రెడీ చేస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ సోల్జర్ పాత్రలో కనిపించబోతుండటం అభిమానులకు పూనకాలు తెప్పిస్తోంది. ఇక ఈ మూవీ ద్వారా ఇమాన్వి అనే కొత్త అమ్మాయి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ప్రభాస్ పక్కన ఈ కొత్త జోడి ఎలా ఉండబోతోందనే క్యూరియాసిటీ అందరిలోనూ ఉంది. ఇక వీరితో పాటు బాలీవుడ్ సీనియర్ నటులు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, అలాగే జయప్రద వంటి లెజెండరీ నటులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. హను రాఘవపూడి మార్క్ లవ్ స్టోరీతో పాటు గ్రాండ్ దేశభక్తి బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న 'ఫౌజీ' సినిమా ప్రభాస్ లైనప్ లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# చీరలో క్లాస్.. గ్లామర్‌లో మాస్

- చీరలో చిచ్చురేపిన దీప్తి సునయన
- అందానికి ఫిదా అవుతున్న నెటిజన్స్!

ప్రముఖ యూట్యూబర్ దీప్తి సునయన గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటిస్తూ.. ఊహించని పాపులారిటీ అందుకుంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ విపరీతమైన ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. కుర్రాళ్ల ఫేవరెట్ బ్యూటీ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా ఈమె అందానికి ఫిదా అయిపోతున్నారు కుర్ర కారు. ఈమె ఒక్క పోస్ట్ పెట్టిందంటే చాలు వేలల్లో లైక్స్, కామెంట్స్ వచ్చి పడతాయి. అటు మోడ్రన్ డ్రెస్ వేసుకున్నా.. చీర కట్టినా సోషల్ మీడియా షేక్ అవ్వాల్సిందే. నిజానికి ఒక్క సినిమా కూడా చేయకుండానే హీరోయిన్స్ ను మించిన క్రేజ్, పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ గా మారుతోంది. ఇకపోతే ఇంస్టాగ్రామ్ వేదికగా అటు గ్లామర్ గా, ఇటు సాంప్రదాయంగా కనిపిస్తూ ప్రేక్షకులను అలరించే దీప్తి సునయన తాజాగా మరోసారి నెటిజన్స్ ముందుకు వచ్చి కుర్రాళ్లను మాయ చేస్తోంది. గ్లామర్ వలకబోస్తూ నడుము వయ్యారాలతో ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరుకు యువత కరిగిపోతున్నారు. తాజాగా చీర కట్టులో కనిపించిన ఈమె ఇందులో లేడీ ఫోటోగ్రాఫర్ గా మారిపోయిందని చెప్పాలి. ఇక దీప్తి సునయన డ్రెస్సింగ్ విషయానికి వస్తే.. ప్యూర్ హ్యాండ్లూమ్ యెల్లో కలర్ కాటన్ శారీ కట్టుకున్న ఈమె.. దీనికి బ్లూ కలర్ బార్డర్తో చీరను చక్కగా డిజైన్ చేశారు. ఇక ఈ బార్డర్ ను మ్యాచింగ్ చేస్తూ స్లీవ్ లెస్ బ్లూ కలర్ బ్లౌజ్ ధరించింది. ఇక నడుము అందాలను హైలెట్ చేస్తూ బ్యాక్ నుండి దిగిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. హీరోయిన్ రేంజ్ లో ఇంత అందాన్ని ఒలకబోస్తున్న ఈమె ఎందుకు సినిమాలలో అవకాశాలను అందుకోవడం లేదు అనే కామెంట్లు వినిపిస్తూ ఉండడం గమనార్హం.



# పట్టు చీరలో రంగమ్మత్త

- మోడ్రన్ నుంచి ట్రెడిషనల్‌కు
- అనసూయ కొత్త లుక్ చూసి అభిమానులు ఫిదా

ప్రముఖ యాంకర్ అనసూయ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ముఖ్యంగా జబర్దస్త్ షోలో యాంకర్ గా పనిచేస్తున్న సమయంలోనే పలు చిత్రాలలో నటించిన ఈమె.. తన కెరియర్‌లో ఎన్నో మరిచిపోలేని పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. రంగస్థలంలో రంగమ్మత్త , పుష్ప సినిమాలో దాక్షాయని ఇలా పలు పాత్రలు పోషించి మెప్పించింది. అంతేకాదు రజాకార్ చిత్రంలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా అనసూయ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా సోషల్ అంశాలపై స్పందిస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అలాంటి ఈమె తాజాగా పట్టుచీరలో నిండుగా కనిపించి అందరిని ఆశ్చర్య పరిచింది. బ్లూ కలర్ పట్టుచీర కట్టుకొని దీనికి కాంబినేషన్‌లో కట్ వర్క్ తో డిజైన్ చేసిన మల్టీకలర్ బ్లౌజ్ ధరించి తన అందాలను ఫుల్ ఫిల్ చేసుకుంది. ముఖ్యంగా జుట్టును ముడిపెట్టి.. మెడలో ముత్యాలతో, మల్టీ కలర్ పూసలతో డిజైన్ చేసిన చౌకర్ ధరించి తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. ఇక ఎప్పుడూ చిట్టి పొట్టి బట్టలతో సోషల్ మీడియాలో మంట రాజేసే ఈ ముద్దుగుమ్మ ఇలా ఒక్కసారిగా సంప్రదాయంగా కనిపించేసరికి అభిమానులు సైతం ఆశ్చర్యపోతున్నారు. సాంప్రదాయంగా తెలుగు అమ్మాయిలా ఉంది అంటూ ఈమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికైతే అనసూయ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



# పాయల్ రాజ్‌పుత్ స్టన్నింగ్ లుక్..

## కుర్రాళ్లను ఆకట్టుకుంటున్న లేటెస్ట్ ఫోటోషూట్!

టాలీవుడ్ లో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో 'ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాలతో బలమైన ముద్ర వేసుకుంది బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్. తాజాగా ఈ అమ్మడు ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. గ్రే కలర్ అవుట్‌ఫిట్‌లో పాయల్ అల్ట్రా స్టైలిష్‌గా మెరిసిపోయింది. "ఇన్‌హేల్ - ఎక్స్‌హేల్ " అంటూ షేర్ చేసిన ఈ ఫోటో షూట్‌లో ఆమె గ్లామర్, రాయల్ లుక్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ అప్‌డేట్స్‌ను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఒక సాఫ్ట్ బ్రౌన్ బ్యాక్‌డ్రాప్‌లో డ్రెస్ వేసుకుని పాయల్ ఇచ్చిన పోజులు అదిరిపోయాయి. దీనికి తోడు ఆమె హెయిర్ స్టైల్ ఈ లుక్‌కు మరింత రాయల్ టచ్ ఇచ్చాయి. ఇక స్టైలింగ్ నుండి మేకప్ వరకు ప్రతిదీ పర్ఫెక్ట్‌గా కుదరడంతో పాయల్ ఇందులో చాలా ఎలిగెంట్‌గా కనిపిస్తోంది.

# లెనిన్‌తో అఖిల్ బిగ్ హంట్

- ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్!
- ఈ మూవీపైనే అఖిల్ ఆశలు




అక్కినేని అఖిల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'లెనిన్'. చాలా కాలంగా షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా జూలై 10న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన బిగ్గెస్ట్ అప్‌డేట్‌ను చిత్ర యూనిట్ తాజాగా ప్రకటించింది. 'లెనిన్' అఫీషియల్ ట్రైలర్‌ను జూన్ 30న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. వినరో భాగ్యం విష్ణు కథ వంటి హిట్ సినిమా దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం గ్రామీణ నేపథ్యం, కుటుంబ భావోద్వేగాలు, పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో రూపొందుతోంది. గతంలో విడుదలైన టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోతున్న ట్రైలర్ సినిమా రేంజ్‌ను మరింత పెంచుతుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు ఈ సినిమాలో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, స్టార్ కంపోజర్ థమన్ సంగీతం అందిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో అఖిల్ సాలిడ్ హిట్ కొడతాడని అఖిల్ ఫాన్స్ ధీమాగా ఉన్నారు. అటు కింగ్ నాగార్జున కూడా లెనిన్ సూపర్ హిట్ అవుతుందని గతంలో వెల్లడించారు.

Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idhinijamNellore @gmail.com